ఈ ఏడాది ప్రదర్శనంలో రక్షణ విభాగానికి సంబంధించిన స్టాలు ప్రత్యేక ఆకర్షణగా వున్నవి. రక్షణ శాఖ సహకారంతో ఇక్కడ ఏర్పరచబడిన చిన్నతరహా ఆయుధాలు స్టాలు సందర్శకులను ఆకర్షించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలి యుద్ధానికి సంబంధించిన ఫోటోలను, పాకిస్తాన్‌పై భారత సైన్యం సాధించిన విజయం చిత్రాలను ప్రదర్శించింది. విమానదళం గురించి, వివిధ బలాలకు రిక్రూట్ చేసుకునే కేంద్రాల గురించి కూడా ఇక్కడ సమాచారం అందజేయబడింది.

మొన్న జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ప్రదర్శన నిర్వాహక సంఘం గౌరవ కార్యదర్శి డాక్టర్ అమ్మాదుద్దీన్ మహ్మద్ సమర్పించగా, ప్రదర్శన కాలాన్ని మరో రోజులు పొడిగించి తద్వారా ఆదాయం రు. 25 వేలు మొత్తం జాతీయ రక్షణ నిధికి ఇవ్వాలని నిర్ణయించామని, తెలిపారు. ఇంతవరకు ప్రతి ఆదివారంనాడు మేము ప్రతి టిక్కెట్‌పై వచ్చిన పైసలు అదనంగా వసూలు చేసి జాతీయ రక్షణ నిధికి రు. 25367—40 లు వసూలు చేశామని, తమ సంఘం ఇదివరకే రక్షణకి ఒక లక్ష రూపాయల విరాళం ఇచ్చిన విషయం ఆయన చెప్పారు. పరిశ్రమల మంత్రి శ్రీ జె. చొక్కారావు, ప్రదర్శన సంఘం అధ్యక్షుడు, పారిశ్రామిక వాటిక అధికారులు ప్రత్యేక శ్రద్ధ మూలంగా 200 పరిశ్రమలు, 35 సంస్థలు ప్రదర్శనలో పాల్గొన్నాయని.

ఆ సృష్టి బహుమతి, దేశమంతటి ప్రజల దృష్టిని ఆకర్షించినదని, ఆ పోటీకి 15 ఎంట్రీలు వచ్చాయి. బెంగాల్, మహారాష్ట్ర రాష్ట్రాలనుండి కూడా వచ్చిన వస్తువులలో వున్నాయని డాక్టర్ కృష్ణ తెలిపారు. పండ్లరసాలు, పండ్ల, పుష్పాలు ప్రదర్శనలో పాల్గొన్నాయని ఆయన అన్నారు.

అన్నది ఈ పోటీలో ఈ ఏడాది కాంగ్రెస్ పోయడం, బొమ్మలు తయారు చేయడం, బొమ్మలు తయారుచేసి ఆకట్టుకుంటూ కూడా రూపాలలో కొత్త టెక్నిక్, బాల్ వున్నది. ఇది అసలు బాల్ పోటీలు మితవాద కమ్యూనిస్టుమెంట్ ఛాంపియన్ షిప్‌లో దక్షిణాది అంతటి నుంచి ఆటగాండ్రు పాల్గొన్నారని ఆయన వివరించారు.

హాబీల పోటీ తొలిసారిగా నిర్వహించబడింది, స్టాంపులు, నాణాలు సేకరణలో గెలిచినవారికి బహుమతులు ఇవ్వబడ్డాయని ఆయన అన్నారు.

—:o:—

## అగ్నిప్రమాదంలో ముగ్గురు బాలల సజీవదహనం

బెంగుళూరు, ఫిబ్రవరి 13: కోలారు జిల్లాలోని కరుణాకలాపాళ్లిలో గత గురువారం నాడు ఒక అగ్నిప్రమాదంలో ముగ్గురుపిల్లలు సజీవంగా దహనమై పోయారు. ఒక గడ్డివాము అంటుకుని దగ్గరలోనే వేరుశనగకాయలు కాల్చుకుంటున్న 5 గురు పిల్లలపై మంటలు పడ్డాయి. ఇద్దరు పారిపోయి ప్రాణాలు రక్షించుకున్నారు.

## ఇతరమతాల పరిజ్ఞానం

### మంత్రి శ్రీ మూర్తిరాజు ఉద్ఘాటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : ప్రతివారు తమ మతాన్ని గురించిన పరిజ్ఞానాన్ని మాత్రమే కలిగి ఉండడమే గాక, ఇతర మతాలను గూర్చిన పరిజ్ఞానం కూడా కలిగి ఉండాలని అలా ఉండడం వల్ల ఇతరుల మతాలవారిని ప్రేమించే వాతావరణం దోహదం చరుతుందని హార్టికల్చర్ శాఖ మంత్రి శ్రీ పి.వి. మూర్తిరాజు అన్నారు.

ఇస్లామిక్ తెలుగు రచయితల సమావేశానికి ఆయన ప్రారంభోత్సవం గావించారు. ఆంధ్రప్రదేశ్ తెలుగు ఇస్లామిక్ అకాడమీ వారు ఆ సభను ఏర్పాటు చేశారు.

శ్రీ షైనుల్లాబుద్దీన్ అధ్యక్షతవహించారు ఖురాన్, ఇస్లాం సాహిత్యాన్ని తెలుగులోనికి అనువదించాలన్న అకాడమీ లక్ష్యాన్ని మంత్రి ప్రశంసించారు.

శ్రీయుతులు నూరుల్లా ఖాదరీ, షేక్ దావూద్, సైయ్యద్ మొహియుద్దీన్‌హుస్సేన్, మహమ్మద్ యూనస్, పీరేనిజాము, షేక్ కమల్ మహమ్మద్, అబాబల్లా, డా. గౌజ, ఎస్. ఎం. మాలిక్, మస్తాన్ సాహెబ్, అబ్దుల్‌రాజ్‌లు మహమ్మద్ ప్రవక్తను గురించి తెలుగులో ప్రసంగించారు.

తెలుగు ఇస్లామిక్ అకాడమీకి మంత్రి శ్రీ మూర్తిరాజు రు. 1116లు విరాళం ఇచ్చారు.

# సమాజావసరాలకు అనుగుణంగా శాసనాల మార్పు

## అటార్నీ జనరల్ నిరేన్ డె సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13: న్యాయశాస్త్రం ప్రజల అవసరాలకు అనుగుణంగా వుండాలని, సాంఘిక ఉద్రిక్తతలను అది వివారింపజేయాలి, దానిని మార్పు చేయాలని భారత్‌పంట వర్తమాన దేశపు సమాజంలో ఇది శీఘ్రగతిని సాగాలని అటార్నీజనరల్ శ్రీ నిరేన్‌డే అన్నారు.

నిన్న ఇక్కడ హైకోర్టు ఆవరణలో ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల మహాసభకు అటార్నీజనరల్ ప్రారంభోత్సవం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి 500 మంది ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. కేంద్ర న్యాయశాఖామంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలే సభకు అధ్యక్షతవహించారు.

మన సమాజంలో పరిస్థితులు, పీడిత ప్రజలు లక్షలాది నుంచి కుటి ఎంతో కాలం ఎంతోకాలం సోర్సు వహించి వుండజాలరని శ్రీ నిరేన్‌డే అన్నారు. న్యాయశాస్త్రం మార్పు లేనిది కాదని సంక్షోభాన్ని నివారించి సమాజానికి తోడ్పడే విధంగా వాస్తవాలకు అనుగుణంగా న్యాయశాస్త్రం యివిడేటట్లు వుండాలని శ్రీ నిరన్‌డే అన్నారు.

మన దేశంలో సామాన్య మానవునికి సంబంధించినంతవరకు న్యాయ శాస్త్రం, రాజ్యాంగంలో నిర్దేశించిన విధంగా సాంఘికలక్ష్యాల సాధనకు సాధనగా వుపకరించాలని ఆయన అన్నారు. ఈ సాంఘిక లక్ష్యాల సాధనకు కాన్ని శాసనాలు ఇదివరకే మన దేశంలో రూపొందించబడినవని, కాని అవి లక్ష్య సాధనకు సమానంగా లేవని, ఇంకా చాలా దూరంలో వున్నవని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

కేంద్రమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే అధ్యక్షోపన్యాసమిస్తూ న్యాయశాస్త్రం రోజుకో సంక్లిష్టమవుతున్నప్పటికీ, అది సామాన్య మానవునికి మరింత చేరువగా వస్తున్నదని అన్నారు. న్యాయశాస్త్రాన్ని సాంఘిక సంస్కరణల సాధనకు సమర్థమైన సాధనంగా భావించాలని ఆయన అన్నారు. న్యాయవాదుల సంఖ్య, న్యాయమూర్తుల సంఖ్య కూడా పెరిగినప్పటికీ, వ్యాజ్యాల పరిష్కారంలో జాప్యం సమస్య తీవ్రంగానే వున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర అడ్వకేటు జనరల్ శ్రీ పి. రామచంద్రారెడ్డి స్వాగతం చెప్పారు.

——o:o——

## తాళ్లరేవు నియోజక వర్గం నామినేషనులు

### కొత్తకాంగ్రెసు అభ్యర్థిత్వం లోసివేత

కాకినాడ, ఫిబ్రవరి 13: తాళ్లరేవు నియోజక వర్గానికి కొత్తకాంగ్రెసు కేంద్ర సంఘంచే నిర్ణయించబడిన శ్రీ శామ్యూల్ జయప్రసాద్ యొక్క నామినేషన్ దరఖాస్తును, స్క్రూటినీలో, షెడ్యూల్డ్ కాస్టు సర్టిఫికెట్ సకాలంలో యివ్వలేకపోయినందున దర్యాప్తులో సందేహాలు వల్లనూ, నిరాకరించబడింది. శ్రీజరుప్రసాద్ యీ సందర్భంగా ఒక ప్రకటన చేస్తూ అసంతృప్తి పెంచిన జిల్లా కొత్త కాంగ్రెసున యొక్క తీరు, తమ అభ్యర్థుల కనుకూలంగా రాజకీయ సలుకుబడిని ఉపయోగించి తన నామినేషను త్రోసివేయించేటట్లు చేసిందన్నారు. జిల్లా కాంగ్రెసు యొక్క యీ చర్య రాష్ట్ర కాంగ్రెసు అధికార వర్గానికి ఒక సవాలు అని ఆయన ప్రకటించారు.

# పశ్చిమ రాజ్యాలకు పాకిస్తాన్ చెల్లించవలసిన ఋణాలు

## బంగ్లాదేశ్‌పై కొంతరుద్దే ప్రయత్నం

లండన్, ఫిబ్రవరి 13:

పాకిస్తాన్ పశ్చిమ రాజ్యాలకు బకాయిపున్న వసూలు కాని ఋణాల విషయంలో కోసం కొంత మొత్తం ఎప్పు బంగ్లాదేశ్ భరించేట్టు చేయడానికి పశ్చిమరాజ్యాలు ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్ అప్పుల విభజను, అప్పులన్నదానా—రావల్పిండిల మధ్య చర్చలు జరగాలని పాకిస్తాన్ సహాయక దేశాలు, ప్రపంచ బ్యాంకు సూచిస్తున్నట్టు తెలుస్తున్నది.

అయితే ఈ సూచనలను బంగ్లాదేశ్ ప్రభుత్వం అంగీకరించడం కష్టమని లండన్‌లోని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

సిద్ధాంత రీత్యా పశ్చిమ రాజ్యాలు చేసిన ప్రతిపాదన పాకిస్తాన్—బంగ్లాదేశ్‌ల మధ్య ఆమోదయోగ్యమైన విభజనకు మార్గం భావించబడుతున్నది. కాని దీనిని కనుక అమలు జరిపినట్లయితే, ప్రస్తుతం దివాళాకోరు స్థితిలో వున్న పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థ, తన విదేశీ ఋణభారాన్ని కొత్త దేశమైన బంగ్లాదేశ్‌పై మోపడం కాగలదని ఇక్కడ పరిశీలకులు భావిస్తున్నారు.

పాకిస్తాన్ తన విదేశీ ఋణాలను ఏళ్ల తరబడి వాపను చెల్లించకపోయినప్పటికీ, ఏకపక్షంగా అది ఈ చెల్లింపులపై మారిటోరియం ప్రకటిస్తూ వచ్చింది. బంగ్లాదేశ్‌ను కోల్పోవడంతో పాకిస్తాన్ విదేశీ మారక ద్రవ్యం దాయపు శక్తి మరింత తీవ్రంగా తగ్గిపోయింది.

——:o:——

## హైదరాబాద్‌లో స్ప్రింగ్‌ల ఫ్యాక్టరీ

### కర్నూలు వాస్తవ్యునికి అనుమతిపత్రం మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : హైదరాబాదులో సాలుకు 600 టన్నుల మేరకు అన్ని రకాల స్ప్రింగ్‌లను తయారు చేసే కర్మాగారాన్ని 40 లక్షల రూపాయల పెట్టుబడితో స్థాపించడానికి భారత ప్రభుత్వం సిఫారసుపై కర్నూలుకు చెందిన శ్రీ ఎం. పి. సోమన్నకు అనుమతి పత్రాన్ని మంజూరు చేశారు. ఈ కర్మాగారం వల్ల 400 మందికి ఉపాధి అభిస్తుంది.

——:o:——

## సాయుధదళాల శవుర్యం చూపే పాటోలప్రదర్శన

### సికింద్రాబాదులో ఏర్పాటు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : ఇటీవలి యుద్ధంలో భారత సాయుధ దళాల పరాక్రమం, త్యాగాల వివరించే చాయాచిత్రాలు ప్రదర్శన ఈ నెల 12 నుండి సికింద్రాబాద్‌లోని మహాబూబ్ కళాశాలలో ఏర్పాటు అయింది. 100 చాయాచిత్రాలుగల ఈ ప్రదర్శన 16వతేది వరకు ఉంటుంది. ప్రతి రోజు సాయంత్రం 4 గంటలకు నుండి 8 గంటలవరకు ఈ చిత్ర ప్రదర్శనను పౌరులు చూడవచ్చు.

## తమిళనాడు మంత్రుల ఎదుట కొత్తకాంగ్రెసు నల్లజెండా ప్రదర్శనలు

రాజపాలయం, ఫిబ్రవరి 13: తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి, యితర మంత్రుల ఎదుట నిన్న యిచ్చట షుమారు 3000 మంది కొత్త కాంగ్రెసు కార్యకర్తలు నల్ల జెండాలతో ప్రదర్శనలు జరిపారు.

తమిళనాడు రవాణా మంత్రి రామచంద్రన్ యిటీవల ప్రధాని పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా యీ ప్రదర్శనలు జరిగాయి.

మంత్రి క్షమాపణ కోరాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు.

——o:o——

## గోవాలో ప్రధాని పర్యటన

పానాజీ, ఫిబ్రవరి 13 : ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఫిబ్రవరి 19 న గోవాలో పర్యటించి పలుచోట్ల ఎన్నికల సమావేశాలలో ప్రసంగిస్తారని గోవా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పురుసోత్తమ కాకోడ్కర్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

## బెంగాల్లో మార్క్సిస్టుల బలం తగ్గుదల

### హెన్రీ అస్టిన్ ప్రకటన

కోజికోడ్, ఫిబ్రవరి 13: పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీకి బలం తగ్గిపోతున్నదనీ, వారిపరాజయంతప్పదనీ, తమకు కలుగబోయే పరాజయాన్ని కప్పిపుచ్చుకోవటానికే యీ ఎన్నికలు సక్రమంగా జరుపబడటంలేదని వారు యిప్పటినుంచే నినాదాలు మొదలుపెట్టారు అని కొత్త కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి డా. హెన్రీ అస్టిన్ నిన్న యిచ్చట పేర్కొన్నారు.

పాండిచేరిలో కొత్తకాంగ్రెసు తన అభ్యర్థిని ఉపసంహరించుకోనకపోతే తమిళనాడులో కొత్తకాంగ్రెసు— డి. ఎం. కె. ల పొత్తు విచ్ఛిన్నం కాగలదని డి. ఎం. కె. చేస్తున్న బెదిరింపులను గురించి ఆయన ప్రస్తావించి, పోయిన సంవత్సరం లోక్‌సభ ఎన్నికల వరకే తమ పార్టీకి డి. ఎం. కె. తో పొత్తు గలదనీ, రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు యీ పొత్తు లేదనీ శ్రీ అస్టిన్ విలేకరుల సమావేశంలో వివరించారు.

సి. పి. ఐ. తో సహా ఏ పార్టీతో కూడా తమ పార్టీకి దేశవ్యాప్తంగా ఎన్నికల ఒప్పందం లేదనీ అక్కడక్కడ స్థానికంగా సర్దుబాట్లు మాత్రమే జరిగాయనీ ఆయన వివరించారు.

——o:o——

## హర్యానాలో

చండీఘర్, ఫిబ్రవరి 13: హర్యానా అసెంబ్లీ స్థానాలు మొత్తం 81. వీటిలో 80 స్థానాలకు పరిశీలన పూర్తి అయింది. మొత్తం 11 మంది అభ్యర్థుల నామినేషన్‌లు తోసివేయబడ్డాయి. మరో యిద్దరు అభ్యర్థుల నామినేషన్‌లు యింకా పరిశీలనలో వున్నాయి. మరొక స్థానం విషయం నేడు తెలుస్తుంది.

# చైనానుంచి అల్పసంఖ్యాక వర్గాల ప్రజల పరారీ

మాస్కో, ఫిబ్రవరి 13 : మావోయిస్టు దమనవితికి తట్టుకోలేక, చైనాలోని అల్ప సంఖ్యాక వర్గాలవారు కట్టుదిట్టమయిన భద్రతా ఏర్పాట్లు వున్నప్పటికీ రష్యా, మంగోలియాలలోకి ఇంకా పారిపోయి వస్తున్నట్లు సోవియెట్ ప్రభుత్వ పత్రిక ఇజ్వెస్తియా నిన్న వెల్లడించింది.

జాతీయ అల్ప సంఖ్యాక వర్గాల పట్ల మావోయిస్టులు అనుసరిస్తున్న విధానాన్ని ఆ పత్రిక నిశితంగా విమర్శించింది. బెంగాలీ పట్ల పాకిస్తాన్ అనుసరించిన వైఖరితో మావోయిస్టుల వైఖరిని ఈ పత్రిక పోల్చింది.

తూర్పు బెంగాల్‌లోని ఏడున్నర కోట్ల ప్రజల అభీష్టాలకు, ఆశయాలకు పెకింగ్ వ్యతిరేకంగా వుండడం చైనా లోని జాతీయ అల్ప సంఖ్యాకవర్గాల పట్ల పెకింగ్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఫలితమేనని పత్రిక వ్రాసింది.

చైనాలోని జాతీయ అల్ప సంఖ్యాక వర్గాల పట్ల, మావోయిస్టులు అనుసరిస్తున్న దమన నీతి తూర్పు బెంగాల్ ప్రజల పట్ల పాకిస్తాని అధికారులు అనుసరించిన వైఖరికి ఏమీ తీసిపోదని పత్రిక పేర్కొన్నది.

చైనాలోని జాతీయ అల్ప సంఖ్యాక వర్గాల వారు అక్కడనుంచి పారిపోయి వస్తున్నారనీ అక్కడి సుఖజీవనాన్ని వదులుకొని కాని దమనవితికి తట్టుకోలేక వారు వచ్చేస్తున్నారని పత్రిక వివరించింది.

## లైట్‌హౌస్‌ల కేంద్ర సలహాసంఘం పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 13: లైట్‌హౌస్‌ల కేంద్ర సలహా సంఘాన్ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. 16 మంది సభ్యులు గల ఈ సలహా సంఘం రెండేళ్లపాటు అమలులో వుంటుంది. దీనికి కేంద్ర రవాణా, నౌకాయాన శాఖ కార్యదర్శి అధ్యక్షుడుగా వుంటారు.

ఈ సలహా సంఘంలో భారత్ మెరైన్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. జగన్నాథరావు, విశాఖపట్నం పోర్టు ట్రస్టు డిప్యూటీకన్జర్వేటర్ శ్రీ ఎస్. కె. సోమయాజులు కూడా సభ్యులుగా వున్నారు.

# ఉస్మానియా యూనివర్శిటీలో త్వరలో ఆనర్స్ డిగ్రీలు తరగతులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : ఉస్మానియా విశ్వవిద్యాలయపు ఆర్థికపరిస్థితి మెరుగుపడిన వెంటనే విశ్వవిద్యాలయంలో ఫోర్టీ ఆనర్స్ తరగతుల బోధన ప్రారంభం కాగలదని ఉపాధ్యక్షుడు శ్రీ వి.వి. నరోత్తమరెడ్డి ప్రకటించారు.

నిన్న సాయంత్రం దర్బార్ హాలు మహిళా కళాశాలలో తమకు జరిగిన సన్మానానికి ఆయన సమాధానం చెబుతూ, ఉద్యోగావకాశాలు కలుగజేసే కోర్సులను ప్రారంభించాలని కూడా ఉస్మానియా విశ్వవిద్యాలయం భావిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉస్మానియా ఉపాధ్యాయుల సంఘంవారు ఆయనకు సన్మానం జరిపారు.

రాజకీయ పార్టీల జోక్యం వలననే విద్యార్థులలో క్రమశిక్షణ రాహిత్యం పెరుగుతున్నదని ఆయన అంటూ, విద్యార్థుల జోలికి పోకుండా వారిని సాధీగాదారికి నిన్నవలసినదిగా ఆయన రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. విద్యాబోధన పద్ధతిలో కూడా తీవ్రమైన మార్పులు జరగాలని ఆయన కోరారు.

అంతకుముందు ఉస్మానియా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ యు. బి. ఎస్. స్వామి ఉపాధ్యక్షునికి స్వాగతమిస్తూ ఉపాధ్యాయులు ఎదుర్కొనే సమస్యలను వివరించి వాటిని త్వరితంగా పరిష్కరించాలని కోరారు.

మహిళా కళాశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జాన్సులాల ఉపాధ్యాయుల సంఘం తరపున శ్రీమతి సులోచనా నరోత్తమరెడ్డికి పుష్పమాల వేశారు. డా. స్వామి శ్రీ నరోత్తమరెడ్డికి పుష్పమాల వేశారు. కెమిస్ట్రీ విభాగం అధికారిణి శ్రీమతి క్వాదిర్‌బేగం శ్రీ సులోచనానరోత్తమరెడ్డికి మహిళా కళాశాల తరపున పుష్పమాల వేశారు. ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి శ్రీ లక్ష్మీకాంతారావు పెన్ను వందన సమర్పణ చేశారు.

——:o:——

## తెలుగుభాషలో పండితులకు సన్మానం

### సాహిత్య అకాడమీ కార్యక్రమం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 :తెలుగు సాహిత్యంలో వివిధ రంగాలలో పండితులను ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారి ఆధ్వర్యంలో సన్మానించారు. ఉత్తరప్రదేశ్ గవర్నర్, అకాడమీ అధ్యక్షుడు డా. బి. గోపాల రెడ్డి సన్మానాలు జరిపారు.

శ్రీయుతులు మరుపూరు కోదండ రామరెడ్డి, మొక్కపాటి నరసింహాశాస్త్రి, గంటిజోగి సోమయాజి, బులుసు అప్పన్నశాస్త్రి, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, జె. బాపురెడ్డి, ఎస్. ఆర్. నంది, ఆరుద్ర, శ్రీమతి బసవరాజు రాజ్యలక్ష్మి, వానిరెడ్డి సీతాదేవిలను సన్మానించారు.

శ్రీ నోరి నరసింహాశాస్త్రి, శ్రీ బి. వి. కృష్ణారావు, శ్రీ మహీధర రామమోహనరావులకు వేయి నూటపదహారు రూపాయలు ఒక్కొక్కరికి ఇచ్చి సత్కరించారు.

డా. బి. రామరాజు వందనసమర్పణ చేశారు. అకాడమీ కార్యదర్శి శ్రీ డి. రామానుజరావు స్వాగతం చెప్పారు.

——:o:——

## రాజస్తాన్ నుంచి 15 మంది స్త్రీల పోటీ

జైపూర్, ఫిబ్రవరి 13: రాజస్థాన్ అసెంబ్లీకి పోయినసారి జరిగిన ఎన్నికలలోకన్నా తక్కువ మంది సంఖ్యలో స్త్రీలు యీ సారి పోటీకి దిగారు.

పోయినసారి 19 మంది స్త్రీలు పోటీ చేస్తే యీ సారి 15 మంది మాత్రమే రంగంలో వున్నారు. వీరిలో 12 మంది కాంగ్రెసు తరపున, జనసంఘం నుంచి ఒకరు, స్వతంత్ర కాంగ్రెసు నుంచి ఒకరు పోటీ చేస్తున్నారు. ఒకరు యిండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు.

## అభ్యర్థితోపాటు డమ్మీ నామినేషన్ కూడా త్రోసివేత

### గోవాలో ఒక నియోజకవర్గంలో సంఘటన

పాలాజీ, ఫిబ్రవరి 13 : దక్షిణ గోవాలోని మార్గావం నియోజకవర్గంలో కాంగ్రెసుపార్టీకి ఇద్దరు అభ్యర్థులను నిలబెట్టినా చివరికి పరిశీలనానంతరము ఒక్కరు కూడా కాకుండా పోయారు. కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మోహన్‌దాస్ నోనుసర్లేకర్ అభ్యర్థి పత్రం, అయనకు డమ్మీగా వేసి శ్రీ ప్రమోద శివరాంకోర్డే నామినేషను పత్రం రెండు సక్రమంగా లేని కారణంగా త్రోసివేయబడినాయి.

## చిట్టగాంగ్ రేవులో 2 నౌకల్లో పేలుళ్లు

చిట్టగాంగ్, ఫిబ్రవరి 13: చిట్టగాంగ్ రేవులో నిన్న ఉదయం రెండు ఆయిల్ టాంకర్లలో పేలుళ్లు సంభవించగా నౌకలో మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో ఆరుగురు వ్యక్తులు మరణించారు.

మరి పెక్కు మంది జాడ తెలియడం లేదని బి. ఎస్. ఎస్. వార్తా సంస్థ తెలిపింది.

## నిర్మాణాత్మక కార్యక్రమంపై కాంగ్రెసు విశ్వాసం

### ఎన్నికల సభలో పి. వి. ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 17 : కాంగ్రెసు పార్టీ నిర్మాణాత్మక కార్యక్రమం వట్ల విశ్వాసం గల పార్టీ అని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న రాత్రి సికింద్రాబాద్‌లో మనోహర్ టాకీసు సమీపాన జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు. శుష్కప్రియాలు వలకటం, భూస్వాస్తాలు చూపటం కాంగ్రెసు పార్టీ విధానం కాదని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఇస్మాయిల్ సమావేశానికి అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ మార్చిలో రాష్ట్ర శాసన సభకు జరుగబోయే ఎన్నికలకు అంకురార్పణగా 17 స్థానాలలో విజయం రావడము కాంగ్రెసు విజయ పరంపరకు నాందీ వాక్యమని, కాంగ్రెసు రథానికి ఇక తిరుగు లేదనీ ప్రకటించారు. కాంగ్రెసుకు వచ్చే అఖండ విజయం యొక్క పరిమితి ఎంత అనేదే చూడవలసిన విషయమని అన్నారు. అత్యధిక సంఖ్యలో వోట్లు సంపాదించిన కాంగ్రెసు అభ్యర్థికి తాము బహుమాన మివ్వ సంకల్పించామని అన్నారు.

సభ అధ్యక్షుడు శ్రీ ఇస్మాయిల్ ప్రసంగిస్తూ శ్రీమతి ఇందిరా గాంధివంటి గొప్ప ప్రధాని నాయకత్వాన కాంగ్రెసు పక్షం పేదలను ఉద్ధరించటానికి చేస్తున్న కార్యక్రమం, బంగ్లాదేశ్ విషయము ప్రజలు తమ ఆనందాన్ని పోటీలేని కొన్ని స్థానాల ఎన్నిక ద్వారా రుజువు పర్చారని అన్నారు.

శ్రీమతి తేళ్ల లక్ష్మీకాంతమ్మ (ఎం. పి.) ప్రసంగిస్తూ తెలంగాణా మున్నగు వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెసు కృషి చేస్తున్నదని అన్నారు. సికింద్రాబాద్ నుంచికాంగ్రెస్‌పక్షాన పోటీచేస్తున్న శ్రీ ఎల్. నారాయణ, కైరతాబాద్‌నుంచి పోటీ చేస్తున్న శ్రీ నాగం కృష్ణ, కంటోన్మెంటు అభ్యర్థి శ్రీమతి మాకమ్మ తమకు వోట్లు యిచ్చి కాంగ్రెసును గెలిపించాలని అన్నారు. శ్రీ అన్నం విశ్వనాథరావు అభివందనాలు తెలిపారు.

——:o:——

## అసెంబ్లీ ఎన్నికలు : పోటీకి నిలిచిన మహిళా ప్రతినిధులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13 : రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్నవారిలో ఈ వరకు 38 మంది మహిళలున్నారు. వీరిలో 30 మందికి కాంగ్రెసు పార్టీ అభ్యర్థిత్వం లభించింది. రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిని శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ నిజామాబాద్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ముఖాముఖి పోటీలో వున్నారు. శ్రీమతి ఈశ్వరీబాయ్ ప్రస్తుతం ఈ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఇటీవల సంస్థా కాంగ్రెసు నుంచి కొత్త కాంగ్రెసులో ప్రవేశించిన శ్రీమతి దొడ్డా నేని ఇందిర పార్టీ అభ్యర్థిత్వం లభించకపోవడంతో తెనాలి నియోజక వర్గం నుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఆమె ప్రస్తుతం ఇదే నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

శ్రీమతి లింగం సీతాదేవి విశాఖపట్నం పార్లమెంట్ నియోజక వర్గం నుండి ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు. శ్రీమతులు ఎం. లక్ష్మమ్మ (మైనారిటీలు—లేబర్ పార్టీ) రాజంపేట నుంచి రంగమ్మారెడ్డి (ఇం) కడప నుంచి బి. రుక్మిణిదేవి (మాజీ శాసన సభ్యురాలు) అనంతపురం జిల్లా మడకశిర నుంచి ఇండిపెండెంటు అభ్యర్థిగాను, శ్రీమతి బి. కుసుమలత ఇండిపెండెంటు అభ్యర్థిగా కరీంనగర్ జిల్లా కుస్తులాపూర్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. శ్రీమతి పత్రి మనెమ్మ (ఇం) తాడేపల్లిగూడెం నుంచి పోటీ చేస్తున్నారు.

కాంగ్రెసు పార్టీ తరపున పోటీ చేస్తున్న ప్రముఖ మహిళలలో క్రిందివారు ఉన్నారు:—

మహిళా సంక్షేమ శాఖా మంత్రిణి శ్రీమతి పద్మాభాస్కరరెడ్డి (గోరంట్ల—అనంతపురం జిల్లా), మాజీమంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి (వికారాబాద్, హైదరాబాద్‌జిల్లా) ప్రస్తుత శాసనసభ కాంగ్రెస్ పక్షం ప్రధాన (కార్యదర్శిణి (శ్రీమతి భవనం జయప్రద వినుకొండ).

——:o:——

## గుజరాత్‌లో అసెంబ్లీకి 21 మంది స్త్రీలు పోటీ

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 13: గుజరాత్ ఈసారి పోయినసారి కన్నా ఎక్కువమంది స్త్రీలు పోటీ చేస్తున్నారు. 1967లో 18 మంది స్త్రీలు పోటీచేస్తున్నారు. వీరిలో మాజీ పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి జయ బెన్‌షా (సంస్థా కాంగ్రెసు) ప్రదేశ్ కాంగ్రెసు వైస్ ప్రెసిడెంట్ (సంస్థ) శ్రీమతి కాంతాబెన్ త్రివేది మాజీ అసెంబ్లీ సభ్యురాండ్రు మరో నలుగురు వున్నారు. పార్టీల వారీగా చూస్తే కాంగ్రెసు నుంచి 12 మంది, కాంగ్రెస్ సంస్థ వారు 7 గురు. స్వతంత్ర, సి. పి. ఐ. ఒక్కొక్కరు స్వతంత్రులు ఒకరు పోటీలో


విద్యారంభ అధిగమించి సంపదలకు మంత్రం "బంగారం లాంటి పంట, బరువైన లాంటి వెంట

రాజకీయ వ్యాఖ్యానం:

# కొత్త కాంగ్రెస్సూ - మితవాద కమ్యూనిస్టులు

భారత కమ్యూనిస్టు పార్టీ (మితవాద కమ్యూనిస్టుపార్టీ)తో కొత్త కాంగ్రెస్ కొన్ని రాష్ట్రాలలోనే అయినా ఎన్నికల పొత్తు కుదుర్చుకోవడం ఆ కొత్త కాంగ్రెస్‌వాదు లకు కొంత ఉత్సాహాన్ని కలగజేస్తున్నట్టుంది. పద కొండు రాష్ట్రాలలోను ఐదు రాష్ట్రాలలో మాత్రమే ఈ పొత్తు పెట్టుకున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీలో గూడా ఈ సంఘటన ఉంది. ఈ ఎన్నికలలో కొత్త కాంగ్రెస్ మొత్తం 25 వందల స్థానాలకు పోటీ చేస్తూ ఉండగా వాటిలో 116 స్థానాలు మాత్రమే మితవాద కమ్యూనిస్టులకు కేటాయించారు. ఇది పెద్ద విషయం ఏమీకాదు. అయితే ఇక్కడ విషయం ఇది కాదు, విషయం సిద్ధాంతం. పోస్టల్ బాలెట్టుకు జరిగిన మధ్యంతరం ఎన్నికలలో కొత్త కాంగ్రెస్సు పాపుపట్టాలని చెప్పబడిన పక్షాలకు మధ్య అలిఖిత అవగాహన ఒకటి ఏర్పడి ఉంది. ఆ పక్షాలలో డి. ఎం. కే. రావడం కొంత విచిత్రంగా పుష్పదనుకున్నా, అక్కడ ఆ అవగాహన ఉంది. అప్పుడు సంగతి అది. అప్పుడు కొత్త కాంగ్రెస్ సాహసించి బహిరంగంగానే మితవాద కమ్యూనిస్టులకు స్థానాలు తేలాయించింది. ఇట్లా చేయటం బహాశా ఇదే మొదటిసారి ఏమో!

లోకసభకు జరిగిన ఎన్నికలప్పుడు ప్రధాన మంత్రి శ్రీమతి గాంధి మితవాద కమ్యూనిస్టులతో ఎక్కువ సహకారాన్ని పాంచించారని, శ్రీ జగ్జీవన్‌రామ్‌వంటి నాయకులు ఆ పద్ధతిని ప్రశంసించారని ఒక రకమైన భావం వ్యాప్తిలోనికి వచ్చి ఉంది. ఏమైనా సైద్ధాంతికంగా కమ్యూనిస్టులతో విరోధించే వారు గూడా, ఆ ఎన్నికలలో మితవాద కమ్యూనిస్టులతో పొత్తు కలిసి వచ్చిందని అంగీకరించి ఉన్నారు. సంస్థా కాంగ్రెస్, జన సంఘం, స్వతంత్ర, సోషలిస్టు పార్టీల సంయుక్త వారు ప్రధానమంత్రి కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టులకు మధ్య అలిఖిత అవగాహనను గురించి పెద్దగా ప్రచారం చేసి, శ్రీమతి గాంధి కమ్యూనిస్టుగా మారిపోతున్నట్లు ఒక మాటను వ్యాప్తిలోకి తెచ్చారు. అసలు అప్పుడు నిజం ఏమిటంటే, అప్పుడు శ్రీమతి గాంధికి కమ్యూనిస్టుల మద్దతు కావాలి. ఆ మద్దతు లభించి, ఆమెకు అప్పుడు లాభించింది.

* * *

ఈ శాసన సభల ఎన్నికలలో ఆ కమ్యూనిస్టుల మద్దతు లేకుండానే శ్రీమతి గాంధి నడవవచ్చుగదా, అని కొత్తకాంగ్రెస్‌వాదులు అంటారు. ఇది నిజం కావచ్చు. 1969 నుంచి భారత రాజకీయాలు అవి తిరిగిన మలుపులో తిరక్కుండా ఉండి ఉన్నట్లయితే కాంగ్రెస్‌వారు—తాము ఎదుర్కొంటున్న కష్టాలలోంచి బయట పడడానికి కమ్యూనిస్టుల మద్దతుకోసం ఆశించేవారు అవదనే కూడిరే విషయంకాదు. ఇప్పుడు ఈ కమ్యూనిస్టుల మద్దతు అవసరమా, కాదా అన్నది ఇక్కడ ఇప్పుడు సమస్యకాదు. కొత్త కాంగ్రెస్ రుణం తీర్చుకోవలసి ఉంది. ఆ రుణాన్ని ఇప్పుడు ఈ పరిమిత సంఘటన రూపంలో కొత్త కాంగ్రెస్ తీర్చుకుంటున్నది. ఇది అసలు విషయం.

మితవాద కమ్యూనిస్టుపార్టీ వారికి 116 స్థానాలు వదిలి పెట్టడం విషయంలో కొత్త కాంగ్రెస్ అధిష్ఠానవర్గం పెద్దలు సత్ప్రవర్తనం విచిత్రంగా ఉంది. ఏ రాష్ట్రాలలో మితవాద ప్రతీప శక్తులు, అతివాద పోకడల పక్షాల సవాలు ఎక్కువగా ఉన్నదో అటువంటి రాష్ట్రాలలో మాత్రమే ఈ ఏర్పాట్లు చేయకోవడం జరిగింది అన్నది ఆలోచించవలసిన విషయం. దీనివల్ల ఇటీవల రాజకీయ పక్ష ధ్రువీకరణత అంటూ ఒకటి జరిగిందని, ఆ స్థితిలో కొత్త కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టులా మాత్రమే నిజమైన వామపక్షాలని, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వామపక్ష పోషకవాదం అలుపు లేనిది అని, సోషలిస్టు పార్టీలో సహా అన్ని పక్షాలు దక్షిణ ప్రతీప వాద పక్షాలని మనం అర్థం చేసుకోవలసిన స్థితి ఏర్పడుతుంది. ఇది ప్రస్తుత పరిస్థితి ఆధారపడి ఉంటుంది. ఇప్పుడు కొత్త కాంగ్రెస్‌వారులు ఈ రకమైన సంఘటనను లేక పొత్తును విమర్శిస్తున్నారు. అంటే, ఈ సంఘటన వలన మితవాద కమ్యూనిస్టుపార్టికి ఏదో మేలొచ్చాని అభ్యుతాలేదనికాదు. కొత్త కాంగ్రెస్ పార్టీని మితవాద కమ్యూనిస్టు పార్టీయొక్క సైద్ధాంతిక స్థితులకి దగ్గరియత్నం జరుగుతుందన్న దృష్టితోమాత్రమే విమర్శిస్తున్నారు.

ఈ సీట్లను గురించిన తగాదాలో వీరు—ఇక్కడ శ్రీమతి గాంధికి అనుకూలమైన ఒక అంశాన్ని మరిచిపోతున్నారు. లోకసభ ఎన్నికలప్పుడు ప్రతిపక్ష సంఘటన కట్టిన నాల్గు పార్టీలమధ్య సైద్ధాంతికమైన సిద్ధాంతం ఏమీలేదు. కొత్త కాంగ్రెస్‌లో పోరాటం సాగిస్తున్నామన్న ఏకాకారమున్నత అక్కడ వారిచేత ఉద్ఘాటింగా చెప్పబడివుంది. ముఖ్యంగా శ్రీమతి గాంధివల్ల సమష్టిగా తమ వాలుగు పక్షాలకు తగినంత బలం ఉన్నది అని ఆ నాల్గు పార్టీలు అప్పుడు అనుకున్నాయి. ఆ అనుకున్నది జరగడ్వుంతమాత్రంచేత, అవలు వారి వాదానికి క్షతి రావడంలేదు. దృష్టి వధానికి మాత్రం పరిమితమైన ఏకమన స్కృత వారిని దగ్గరకు తెచ్చింది. ఇప్పుడు కొత్త కాంగ్రెస్ గూడా అదేరకంగా వారింపవచ్చు. కొత్త కాంగ్రెస్‌కు, మితవాద కమ్యూనిస్టుపార్టికి మధ్య ఉన్న సైద్ధాంతిక సంబంధమైన వర్గక సమస్థితి కారణంగా ఈరెండు పార్టీలు దగ్గరకు రాకతప్పదని, అది అనివార్యమని అనవచ్చు. లోకసభ ఎన్నికలప్పుడు శ్రీమతి గాంధి తాను ఒక అతాపానకోసం ప్రయత్నం చేయవలసిన రాజకీయ పక్షాలలో ప్రజా సోషలిస్టుపార్టీ ఒక దానిని గుర్తించి ఉన్నారు. అయితే ఆ ప్రజా సోషలిస్టుపార్టీ శ్రీమతి గాంధియొక్క ఉద్ధత ప్రతికార దోరణుల కుతూహలగల స్థితి కల్గినటువంటిది కాదు. మితవాద కమ్యూనిస్టుపార్టీ—తాను ఒక మర్యాదగల పార్టీనే అనిపించుకోవాలని ఏర్పడ తరబడి పేచీపుండి, పేచీఉండి, కొత్త కాంగ్రెస్ సంస్థానంలో పొత్తులో, ఆ పార్టీతో సిద్ధాంత పార్థక్యం కల్గినట్లు చెప్పుకుంటూ తన వలుకుబడిని ఆ కాంగ్రెస్‌లో లోపల నుంచి తీవ్రవాదాలను ప్రతిఘటించేసే పిలుకు ఉపయోగిస్తూ, సంతృప్తి చెందగల కారణం అక్కడ ఏర్పడి ఉంది. మితవాద కమ్యూనిస్టు పార్టికి కొత్త కాంగ్రెస్ అవకరం కొత్త కాంగ్రెసుకు అక్కడ అంతా ఉంది.

కాబినెట్ ఎన్నికలకు మితవాద కమ్యూనిస్టుపార్టీతో కొత్త కాంగ్రెస్ చేసుకున్న ఏర్పాట్లు పరిమితమైనవంటివి. బెంగాల్ (41 స్థానాలు), బీహార్ (50 స్థానాలు), రాజస్థాన్ (5 స్థానాలు), మధ్యప్రదేశ్ (5 స్థానాలు), ఢిల్లీ (2 స్థానాలు), పంజాబు (13 స్థానాలు)లలో ఈ ఏర్పాట్లు కుదుర్చుకొనబడినాయి. ఈ ఏర్పాట్లు చేసుకున్న ఉద్దేశం ఒకటే. అది పశ్చిమ బెంగాల్‌లో మార్క్సిస్టుల, వంక నుంచి ఒక పర్వం అక్కడ తీవ్ర, ఇతర ప్రాంతంలో జనసంఘీయుల ప్రమాదాన్ని తట్టుకోవడం అన్నదే. ఇటువంటి ఏర్పాట్లు ఇక్కడ కుదిరినప్పుడు భారత కమ్యూనిస్టుపార్టీ ఇతర రాష్ట్రాలలో గూడా ఇటువంటి పద్ధతిలో జరగాలని నిరాటంగా పట్టుబట్టి ఉండాలి. తమకు ఏ ప్రాంతాలలో బలం లేదో, ఆ ప్రాంతాలలో ఆ బలాన్ని కొట్టు సాధించుకోవడం కోసం ఆ పార్టీ అటువంటి పట్టూను ఈ పద్ధతిలో సందర్భంలో పటుతరంచేసుకోవడం తర్కసమం గూడాను. కాని ఇక్కడ కొత్త కాంగ్రెస్‌యొక్క వ్యవస్థ యోజనలు, కార్యక్రమాన్నా బలవు తొలగి పట్టువాయి. ఇప్పటికి కొత్త కాంగ్రెస్ రాష్ట్రాలలో బ్రష్టత వామదాయత్తం చేయడంలో తప్పనిసరి పరిస్థితి ఉరుకుంటున్నట్లు కన్పిస్తుంది. ఎన్నికల తర్వాత—ఆ వామవాదం బలంగా లేని రాష్ట్రాలపై ఘాటని పెట్టడానికి మితవాద కమ్యూనిస్టులపై ఆశతో వ్యవహరించవచ్చునని గూడా అనుకొని ఉండవచ్చు. ఇటువంటిది పశ్చిమ బెంగాల్‌లో సాధ్యమని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నట్లు కన్పిస్తున్నది. మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ ప్రత్యేక అయిన "సీపీఐ(ఎం)" మితవాద కమ్యూనిస్టులను అధికార కాంగ్రెస్ "అంటిల్లా"లనుగా వర్ణించింది. "అధికార కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య శక్తులు సంఘటితం అవుతూ ఉండగా, మితవాద కమ్యూనిస్టుపార్టీయొక్క ఈ విద్రోహం ఇంకోసారి వారియొక్క నిజస్వరూపాలను వల్లడిపేస్తుందారో లక్షణాన్ని బట్టి బయటు చేసింది" అని గూడా వ్రాసింది.

ఎన్నికల ముమ్మరంలో పడినదగ్గరనుంచి కొత్త కాంగ్రెస్‌వారు మితవాద కమ్యూనిస్టులకు ఇప్పుడున్న అక్రోశాన్ని మరిచి పోవడ్డు. స్థానాల విషయంలో పట్టుబట్టు శ్రీమతి గాంధి ఇక ఎంతమాత్రం సిద్ధంగా లేకపోవ విషయం ఎప్పుడో స్థిరపడిపోయింది. అయితే ఇప్పటి ఈ సంఘటనయొక్క అర్థాలు, పరిణామాలను శ్రీమతి గాంధి పార్టీ వారు తేలికగా మూపేస్తున్న దోరణిలో ఉన్నట్లు కన్పిస్తున్నది. అందుకు కారణం ఇది: మితవాద కమ్యూనిస్టులకు వదిలిపెట్టిన స్థానాలు తక్కువ. ఆ స్థానాలలో వారు పరిడి రాజకీయాలకు వడిగట్టేటంతటి శక్తి సంపన్నులుకారు.

—(స్టేట్స్‌మన్ సౌజన్యంతో)

# ఎస్. విశ్వం

# 'దినఫలం'

14-2-72 సోమవారం

ఈ సం. 1893 మాఘమాసం 25

**మేషం**

మీకు ముందుగు ఉపయోగించగల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. అశ్వినీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**వృషభం**

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రోహిణీ నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

**మిథునం**

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. ఆరోగ్యం బాగుండదు. ప్రయాణాలు వాయిదా పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**కర్కాటకం**

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. పుష్యమీ నక్షత్రజాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**సింహం**

కొన్ని వ్యవహారాల్లో అనవసరమైన సందేహాలు కలుగుతాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. వ్యాపారంలో శ్రమ మీద అనుకూలత లభించగలదు. పుబ్బా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**కన్య**

వృత్తిలో అదాయం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. మిత్రుల సహాయం లభించగలదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. హస్త నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

**తులం**

సామాన్యమైన పనులకు కూడా మీరు ఎంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవప్రాపాల్యాలు బాగుంటాయి. ఆర్థిక వ్యవహారాల్లో మెరుగులు ఉగవు. విశాఖ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**వృశ్చికం**

వ్యాపారంలో పాటివారి పోటీ ఉన్నతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభించగలదు. అనూరాధా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**ధనుస్సు**

వృత్తిలో ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. కుటుంబానికి యేదో ఒకవిధంగా డబ్బు చేరికి గలదు. మీకున్న విషయాలను తెల్సుకొంటారు. మూల నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

**మకరం**

అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో అదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ఆరోగ్యం బాగుంటుంది. శ్రవణ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

**కుంభం**

ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వ్యాపారంలో ప్రయోజన కలుగుతుంది. ఆరోగ్యం బాగా ఉండదు. పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

**మీనం**

వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రేవతి నక్షత్ర జాతకులుమాత్రం జాగ్రత్త గా వ్యవహరించడం అవసరం.

- మహేష్


# సిమెంటు తయారీ దేశాభివృద్ధి చిహ్నము!



ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తమైన కృష్ణానదిపై 302 అడుగుల ఎత్తులో నాగార్జునసాగర్ ఆనకట్ట కట్టబడియున్నది. 27 లక్షల ఎకరముల అంజర భూములను పారుచేయుటయే ఈ ఆనకట్టు నిర్మాణ లక్ష్యము! ఇది విశ్వంలోపూర్వము అతిపెద్ద పురోగతిస్థితియొక్క చిహ్నము తనకు

ప్రపంచంలోనే నాగార్జునసాగర్ ఆనకట్ట నిర్మాణములకు కావలసిన స్థిరత్వమునొసగు, ప్రత్యేకంగా కె.సి.పి. & దుర్గా సిమెంటు మాత్రమే ఉపయోగించబడినది

కె.సి.పి. & దుర్గా సిమెంటులో మీకు వలసిన గుణములు కలిగియున్నది. అంతేకాదు, ఇది గట్టిపడుట, నీటిని వారకుండుట, త్వరగ గడ్డకట్టుట, దూడి తక్కువ మోతాదు పక్కదనమును కన్పించజేయుట, మొదలగు గుణములను అత్యంత ఆధిక మోతాదులలో గల్గియున్నవి

అంతేకాదు ఈ కె.సి.పి. దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత నీటి లేత రంగు ఏ విధమైన కర్రీ జరగకుండ కాపాడుతుంది

కె.సి.పి. & దుర్గా సిమెంటు

తయారుచేయువారు:
**ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్.**
సేల్స్ ఆఫీసు—విజయవాడ

**ది కె.సి.పి. లిమిటెడ్.**
38, మౌంటు రోడ్, మద్రాసు-6

SISTA'S-KCP-167 TB.



# ప్రత్తి పండించే వ్యవసాయదారులకు హెచ్చరిక!

**మెటాసిస్టాక్స్** మీ పంటను సారాన్ని పీల్చే పురుగుల నుండి కాపాడుకోడానికి స్ప్రే చేయండి.

**ఫాలిడాల్ పొడి** కాంకి తినే సమిలే అన్ని చీడ పురుగులను గొప్పగా నివారిస్తుంది.

ప్రత్యేకంగా తయారైన

**మెటాసిడ్ కాంబి (పొడి లేక ద్రవము)** ప్రత్తికాయ పురుగులపై వాడండి—

ఎప్పుడూనూ మెటాసిస్టాక్స్, ఫాలిడాల్ పొడి, మెటాసిడ్ కాంబి అను వాటి ప్రతి ప్యాక్‌తోవున్న కరపత్రాన్ని చదివి అట్లే వాడండి. చీడలవలన ప్రత్తి పంటకు వచ్చే నష్టాన్ని పూర్తిగా అపండి. ఇందుకుగాను తప్పక వాడండి.

న్యాయమగు బేయర్

6/182 (780)


# విద్యారంగంలో సంక్షోభం అధిగమనానికి టీచర్ల కృషి

## రాష్ట్ర గవర్నర్ ఖండూభాయ్ దేశాయ్ ఉద్బోధ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13: విద్యా విషయక సంక్షోభాన్ని అధిగమించడం ఉపాధ్యాయులవల్లనే సాధ్యమని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కాలాశాలాధ్యాపకుల సంఘం ఏర్పాటుచేసిన వార్షికోత్సవాన్ని ఆయన నేటి ఉస్మానియా వైద్య కళాశాలలో ప్రారంభించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం వాణి ఉపాధ్యక్షుడు డాక్టర్ రావాడ నారాయణ అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయులను యువతరం బాగుకోసం కృషి చేసే వారుగా పాత తరంవారు పరిగణించాలి, జాతిని శక్తిమంతం చేయాలంటే అధ్యాపకులు అధ్యాపకవర్గం అవసరమని రాష్ట్ర గవర్నర్ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు సమంజసమైనవని వాటిని పరిష్కరించాలని ఆయన చెప్పారు. ఉపాధ్యాయ వృత్తిని నైతికవంతం చేయాలని, మంచి ఉపాధ్యాయుడు ఎప్పుడూ నేర్చుకుంటూనే వుంటాడని ఆయన పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది అయిన మరా నీతత్వాన్ని విద్యార్థులలో ఉపాధ్యాయులు పాదు కొల్పాలని ఆయన కోరారు. విద్యార్థులలో క్రమశిక్షణకు సంబంధించి అవసరమున్నదని ఈ విషయంలో అలోచనా విధానం లోపించింది ఉపాధ్యాయులేనని, శ్రీ దేశాయ్ చెప్పారు.

డాక్టర్ రావాడ నారాయణ అధ్యక్షోపన్యాసంచేస్తూ, క్షణ పాండిత్య ఉపాధ్యాయులే సమస్యకే ప్రధానం విద్యా రంగంలో సంక్షోభం చెప్పబడింది పేర్కొన్నారు. విద్య ప్రాథమికతకు కొత్త పద్ధతులను దళారీగా వాడుట పద్ధతిని ఆయన కోరారు. విద్యార్థులలో శ్రద్ధాసక్తి పెరగడం, కర్తవ్యం పట్ల పాఠశాల పట్ల, దృష్టి పెరగడం, అధ్యాపకులకు బాధ్యతలుగా జాత అవసరం లుగా మారిపోవడం విద్యా వ్యవస్థలో వైఫల్యాలకు కారణాలని ఆయన చెప్పారు. ఆలోచనా దోరణి ప్రతిపాదకగా ఉపాధ్యాయుల ఎంపిక జరగాలని ఆయన కోరారు.

ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామమూర్తి సదస్యలకు స్వాగతం పలికారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కె. జయశంకర్ ప్రసంగిస్తూ కళాశాలాధ్యాపకుల సాంఘిక, ఆర్థికసహకారాలకై పోరాడడానికి ఈ సంఘం నెలకొల్పబడిందని చెప్పారు. ఉన్నత విద్య తాత్కాలిక అధ్యాపకుల సంఖ్య పెరుగుతున్నదని, వారి సమస్యలు రోజు రోజుకు భయం కలిగించేలా పెరుగుతున్నవని ఆయన అన్నారు.

సంయుక్త కార్యదర్శి శ్రీ మహమ్మద్ ఇబ్రహీంఅహ్మద్ వందన సమర్పణ చేశారు.

## ఒలింపిక్ ఉత్సవాల్లో రవిశంకర్ కచ్చేరి

మ్యూనిచ్, ఫిబ్రవరి 13: ఈ సంవత్సరం వేసవి భాగంలో జరుగబోయే ఒలింపిక్ క్రీడోత్సవాలలో భాగంగా జరిగే సాంస్కృతిక ఉత్సవాలలో ప్రఖ్యాత సంగీత విద్వాంసులు రవిశంకర్, యెహూదీమెనూహిన్‌లచే భారతీయ రాగాల ఆలాపన, భారతీయ ఆధునిక కళా ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణలుగా వుంటాయి.

ఒలింపిక్ క్రీడోత్సవాలతోపాటు ఇలా సాంస్కృతిక ఒలింపిక్ ఉత్సవాలు కూడా జరుగుతాయి.

## కపిలేశ్వరపురం సమితి

తూర్పు గోదావరిజిల్లా కపిలేశ్వరపురం సమితి అధ్యక్షురాలు శ్రీమతి ఎస్. వి. రాజరాజేశ్వరమ్మ క్షామ నిధికి రు. 2000 విరాళంగా యిచ్చారు.


# బ్లింకింగ్ వస్తువులు

**LUCAS-TVS** లూకాస్-టివియస్‌వారి ఫ్లాషర్ యూనిట్టు-మీ భద్రతకోసం, ప్రతియొక్క మేలుకోసం

మేము ఉద్దేశించినవి ఏవంటే-మాచే తయారుచేయబడిన, శ్రేష్ఠంగా పనిచేసే హా ఫ్లాషర్ యూనిట్లు (బ్లింకర్స్) గురించి చెపుతున్నాము. అవి నిమిషానికి 60 నుండి 120 సార్లు వెలుగుతూ ఆరుతూ వుంటాయి. వాటిని మీ కారుకి అమర్చండి. ప్రతి ఒకరికీ మీ కారు ఏ ప్రక్కకి మళ్లుతుందో ఇట్టే తెలుస్తుంది.

దాని ఫలితమేమిటి? అతి స్వల్ప విషయాలలో సహితం మేము ఎక్కువ శ్రద్ధ వహించి, మీ కారులో ప్రతి భాగం ఎంతో అద్భుతంగా, ఎక్కువకాలం మన్నేటట్లు జాగ్రత్త పడుతాము. ఏ ఒక్క బల్బు పాడయిపోయినా, వెంటనే డాష్‌బోర్డులో 'వార్నింగ్' సూచిస్తూ లైటు వెలుగుతుంది.

అసలు మా ఫ్లాషర్ యూనిట్లు ఎన్నటికీ చెడవు. అదే మా బ్లింకర్స్ యొక్క గొప్పతనం.

ఇప్పుడిది తగ్గింపు ధరకు లభిస్తోంది.

అమ్మకము మరియు సర్వీసింగ్ చేయువారు:
లూకాస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్
మద్రాసు - బొంబాయి - కలకత్తా - ఢిల్లీ - బెంగళూరు మరియు
టివిఎస్ అండ్ సన్స్ (ప్రైవేట్) లిమిటెడ్
మధురై మరియు భారతదేశపు అన్ని బ్రాంచీలు.

LTVS-4021

అంచు స్థలములు: సుందరం మోటార్స్ (ప్రొప్రయిటర్స్: టి. వి. సుందరం అయ్యంగార్ & సన్సు ప్రైవేట్ లిమిటెడ్, మధురై) సికింద్రాబాద్ • విశాఖపట్నం
మద్రాస్ ఆటో సర్వీసు (ప్రొప్రయిటర్స్: టి. వి. సుందరం అయ్యంగార్ & సన్సు ప్రైవేట్ లిమిటెడ్, మధురై) విజయవాడ.

# రాయలసీమ నుంచి అసెంబ్లీకి పోటీచేస్తున్న అభ్యర్థుల జాబితా

(ఆంధ్రపత్రిక పతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 13:

రాష్ట్ర అసెంబ్లీకి రాయలసీమ నెల్లూరు జిల్లాల నుంచి పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితా ఇది:

## అనంతపురంజిల్లా : 14

**కదిరి:**

పి. నారాయణరెడ్డి (ఇండి), [illegible] (ఇండి), రమణయ్య (కాం), కె. వి. వీరారెడ్డి (కాం).

**పల్లిపాడు:**

అనిశెట్టి వీరన్న (కాం), కొమర పెద్దయ్య (ఇండి), కె. రామచంద్రారెడ్డి (ఇండి)

**గోరంట్ల:**

పి. పద్మనాభరెడ్డి (కాం), పి. రవీంద్ర రెడ్డి (ఇండి), జి. రామచంద్రారెడ్డి (జనసంఘం).

**హిందూపురం:**

తంబి వెంకటరత్నం (జన సంఘం) పి.చెదారి (ఇండి), జి.సోమశేఖర్ (కాం).

**మడకశిర:**

కె. కదిరన్న (జనసంఘం), ఎం. ఎల్లప్ప (కాం), బి. రుక్మిణీదేవి (ఇండి), బి. ఎస్. వెంకటలక్ష్మమ్మ (ఇండి),

**పెనుకొండ:**

గంగుల నారాయణరెడ్డి (ఇండి), డి. నారాయణరెడ్డి (కాం).

**రాయదుర్గం:**

కుమారరెడ్డి (ఇం), తిమ్మప్ప (ఇం), నిమ్మా స్వామి (కాం)

**కళ్యాణదుర్గం:**

(ఎస్.సి.): ఎం. అక్కిబాబు (కాం), బి. సి. మారన్న (ఇండి)

**ఉరవకొండ:**

పి. నారాయణరెడ్డి (సి.పి.ఐ.), వెంకట రామప్ప (కాం), నేమన్న (కాం) చిన్నమారయ్య పి. బసప్ప (ఇం) ఎ. బుడాసాబ్, (ఇండి)

**గుత్తి:**

పి. పెద్దముబ్బయ్య (సంస్థా కాంగ్రెస్), ఆర్. నుల్తాన్ (కాం), టి. పాపిశాహబ్, డి. వెంకటరెడ్డి, జి. వెంకటనాయుడు (విరంతా ఇండిపెండెంట్లు)

**సింగనమల:**

కె. వెంకటాచారయ్య (కాం), ఎ. పెద్దనారాయణ, కృష్ణయ్య, కె. పి. శ్రీరంగయ్య, టి. రంగారెడ్డి, తిమ్మారెడ్డి, వెంకట రమణారావు (విరంతా ఇండిపెండెంట్లు).

**అనంతపురం:**

ఎ. వెంకటరెడ్డి (కాం), ఎం. రామచంద్రరావు (ఎస్. పి.), కె. రాయ చంద్రరావు, వి. లక్ష్మయ్య, జి.వి. సుబ్బారావు, (విరంతా ఇండిపెండెంట్లు).

**ధర్మవరం:**

బి. వి. చౌదరి (కాం), జి. అనంతరెడ్డి, (ఇండి).

**తాడిపత్రి:**

తల్లా సుబ్బారాయుడు (కాం), ఎం. శేషారెడ్డి, టి. భాస్కరరావు (విరంతా ఇండిపెండెంట్లు.)

## కడప జిల్లా : 11

**కోడూరు:**

గుంటి శ్రీరాములు (కాం), ఎస్. వెంకట సుబ్బయ్య (స్వ) ఎం. సుబ్బరామయ్య (ఇం) వై. వెంకటసుబ్బయ్య (ఇండిపెండెంట్లు)

**రాజంపేట:**

కె. శివరామయ్య (కాం), కె. ప్రభావతమ్మ (ఇం) బి. రత్నసభాపతి (స్వ) ఎం. లక్ష్మమ్మ (ఎం.ఎడ్ ఎన్.)

**రాయచోటి:**

అబీబుల్లా మహబూబ్ (కాం) ఎం. నరసింహారెడ్డి, (ఇం)

**లక్కిరెడ్డి:**

పల్లి రాజగోపాలరెడ్డి (కాం) రామసుబ్బారెడ్డి (కాం) రామాంజనేయులరెడ్డి (కాం) ఆదినారాయణరెడ్డి, కె. రామకృష్ణారెడ్డి, పి. గంగిరెడ్డి (విరంతా ఇండిపెండెంట్లు).

**కడప:**

జి. రంగారెడ్డి (కాం), జె. వెంకట రామిరెడ్డి (సి.పి.ఐ.) అబ్దుల్ గఫూర్ సాహెబ్ కె. ఎల్లయ్య, వి. ఆర్. గోపాలకృష్ణ, జమాల్ ఖాన్, నర్సింగులు, రంగమ్మరెడ్డి, (విరంతా ఇండిపెండెంట్లు)

**బద్వేల్:**

బెత్తెరెడుల వీరారెడ్డి (కాం), పి. శివరాజకృష్ణారావు, (ఇం)

**మైదుకూరు:**

ఎన్. పెద్దవాగిరెడ్డి (కాం) పోటీ లేకుండా ఎన్నికైనారు.

**ప్రొద్దుటూరు:**

కె. సుబ్బరావు (కాం), బి. సుబ్బారెడ్డి (సి. పి. ఐ.), వై. సుబ్బారెడ్డి (జనసంఘం) డి. సాలమను (సంస్థా కాంగ్రెస్)

**జమ్మలమడుగు:**

కె. రామయ్య (కాం), తాతిరెడ్డి నరసింహారెడ్డి (ఇం)

**కమలాపురం:**

పి. బుల్లారెడ్డి (ఇం), రాజుల సీతారామయ్య (జనసంఘం)

**పులివెందుల:**

ఉప్పల వెంకట సుబ్బప్ప (మార్క్సిస్టు) జులిరెడ్డి పోమన్న (ఇం) జి. నారాయణరెడ్డి (ఇం) వెంగళ బసిరెడ్డి (కాం) ఎ.పి. సుబ్బారెడ్డి (ఇం) డి. ఆర్. రామకృష్ణారెడ్డి (ఇం)

## చిత్తూరు జిల్లా 15

**కాళహస్తి:**

తున్నాటి బాపయ్య (ఇం) అమ్మాడు బలరామిరెడ్డి (ఇం) బాగ్యాల గంగసుబ్బులమ్మ రెడ్డి (భా.జా. కాంగ్రెస్) ఎడం వెంచలయ్య (ఇం) నూతలపాటి పోట్టి వెంకటప్పనాయుడు (కాం)

**సత్యవేడు:**

పి. దాస్ (కాం), పట్టిగిరి నరసింహులు (ఇం) టి. వీరరాఘవులు (ఇం) వల్లూరి జయరామయ్య (ఇం) సింగమణి (ఇం) డాక్టరు సుందరయ్య (ఇం)

**నగరి:**

కిలారి గోపాలనాయుడు (భా. జా. కాం) జ్ఞాన ప్రకాశం (ఇం)

**పుత్తూరు:**

ఎలుకూరి గోపాలరాజు (కాం) గంధమనేని శివయ్య (సి. పి. ఐ.)

**వేపంజేరి:**

కె. నాగయ్య (ఇం) బంగారు ఆలుమంగం (ఇం) మునిస్వామప్ప (కాం) ఎం. వెంకటస్వామి (జ. సం) సిద్ధయ్య (ఇం)

**చిత్తూరు:**

ఇబ్రహీం (ఇం), కె. ఎం. ఈశయ్య (డి.ఎం.కె.) ఎం. జానకిరామరెడ్డి (జన. సం) దేవగుప్తి ఆంజనేయులు నాయుడు (కాం) బంగారిపాలెం (షె. త.) జి. పంపన్న (ఇం) ఎం. మునిస్వామి (కాం) జి. లక్ష్మి వినాయకమ్మ (జ. సం) సిద్ధయ్య (కాం) శృంగారం (ఇం) వి. సిద్ధయ్యనూర్తి (స్వ)

**కుప్పం:**

ఎస్. ఆర్. గురవరాజు (ఇం), నాన బాలు మునిస్వామి (ఇం) కె. ఎస్. రాజన్ (ఇం) ఎ. రామస్వామి (కాం) డి. వెంకటేశం (ఇం)

**పలమనేరు:**

నారాయణస్వామి (ఇం) టి.సి.రాజన్ (ఇం) ఎం. ఎం. రత్నం (కాం)

**పుంగనూరు:**

టంకశాల వెంకటేశకుప్పన్న, (ఇం) కె. జేవిడ్ (ఇం) పిలిరెడ్డప్పరెడ్డి (స్వ) బాడల కృష్ణమూర్తిరావు (ఇం) రాణిసుందరమ్మణి (కాం)

**బంగారుపాళెం:**

జి. బాలెమ్మ (ఇం) ఎస్. మునుస్వామి (కాం) జి. లక్ష్మీనారాయణ (జనసంఘం) శృంగారం (ఇం) సి. వి. సిద్ధయ్యమూర్తి (స్వతంత్ర)

**మదనపల్లి:**

అల్లూరి నరసింగరావు (కాం) మహలేపల్లి ఎర్రబెరెడ్డి (జ. సం) రాటకొండ రెడ్డప్ప నాయుడు (ఇం)

**తంబళ్లపల్లి:**

టి. ఎస్. అనసూయమ్మ (కాం) ఇండాల సుబ్బయ్య (ఇం) కరణ సుధాకరరెడ్డి (ఇం) సింగదొడ్డి నరసింహులు (ఇం)

**వాయల్పాడు:**

ఎస్. అబుల్‌వాహిద్‌రెడ్డి (కాం.) పింతల కృష్ణప్ప (ఎం. ఎల్.) పిన్నిరెడ్డివారి పెద్ద నారాయణరెడ్డి (ఇం.) రమణారాధ్యులు (ఇం)

**తిరుపతి:**

కొండా వెంకటయ్య కౌడలి (ఇం) ఇ. గోపాలరెడ్డి (జ. సం) తోకల శ్రీనివాసులురెడ్డి (ఇం) వెయిలుమిరి పురుషోత్తమ నెట్టి (కాం) పుల్లారావు బలరామయ్య (ఇం) పల్లారెడ్డిగారి చంద్రశేఖరరెడ్డి (ఇండి) ముత్తిల ముత్యాలరెడ్డి (ఇం) పి. మునిరెడ్డి (ఇం) ముత్యాల ముత్రబ్రహ్మణ్యశెట్టి (ఇం) టి. నారాయణదేవరెడ్డి (సి.సి.ఐ) పిలిరుబదాస్ (ఇం) పిలిరాజశేఖరుడు (కాం) కె. సిద్ధయ్యగారు యాదవ (కాం) పి. సుబ్బయ్యశెట్టి (కాం)

**పీలేరు:**

కంజయ్య (ఇం.) బి. పి. పుల్లయ్యరెడ్డి (ఇం.) మొగిలి పుల్లయ్య (కాం.) పుల్లయ్య రామయ్య నాయుడు (ఇం) ఎస్. నెట్టయ్య (ఇం)

## కర్నూలు జిల్లా : 11

**నంద్యాల:**

ఎస్. ఎ. నబీసాహెబ్ (కాం) బొజ్జా వెంకట రెడ్డి (ఇం), టి. వెంకటస్వామి (ఇం)

**ఆలూరు:**

పి. ఎర్రన్న (ఇం), కరియన్న (ఇం), బి. కృష్ణప్ప (ఇం), వారాయణ పురం ఎర్రప్ప (ఇం), బరికి పెద ఎర్రప్ప (ఇం) మంత్రయ్య (ఇం) రాజరత్నారావు (కాం)

**ఆదోని:**

ముజఫరాలీ ఖాన్ (సి. పి. ఐ.) ఎన్. రామచంద్రారెడ్డి (సి. పి. ఐ.) సి. శంకర రావు (ఇం) శివశంకరయ్య (సి. పి. ఐ.) పాన్. సత్యనారాయణ (కాం)

**ఎమ్మిగనూరు:**

ఇసాక్ (ఇం), పి. ఒ. సత్యనారాయణరాజు (కాం) ఎం. వై. సోమప్ప (సంస్థా కాంగ్రెస్)

**కోడుమూరు:**

డి. మునిస్వామి (కాం).

**కర్నూలు:**

ఆర్బర్‌హుస్సేన్ (ఇం), ఎం. అల్లం (ము.లీ.) బి. వెంకటకృష్ణారెడ్డి (ఇం) పి. మల్లికార్జున శాస్త్రి (జ.సం) రహీంఖాన్ (కాం) టి. కె. ఆర్. శర్మ (ఎస్.పి.)

**పత్తికొండ:**

కె. శంకరరెడ్డి (సి. పి. ఎం), కె. బి. పరమప్ప (కాం) రామయ్య (సి. పి. ఐ.)

**డోన్:**

కేశవరెడ్డి (ఇం), శేషన్న (కాం)

**పాణ్యం:**

ఇ. అయ్యప్పరెడ్డి (కాం)

**నందికొట్కూరు:**

మద్దూరు సుబ్బారెడ్డి (కాం)

**ఆళ్ళగడ్డ:**

శ్రీ జి. తిమ్మారెడ్డి (కాం), ఎన్.సిముబ్బారెడ్డి (ఇం), ఎం. రామగోవిందరెడ్డి (జ.సం)

## నెల్లూరు జిల్లా :

**ఉదయగిరి:**

పి. వెంకటరమణయ్య (కాం.) ఎం.తిమ్మయ్య (స్వ.), జి. రాజారామిరెడ్డి (ఇం)

**కావలి:**

జి. సుబ్బనాయుడు (కాం.) ఎ. వేమారెడ్డి, కొండవీనాయుడు, (ఇండి)

**అల్లూరు:**

ఆర్. దశరథరామిరెడ్డి (కాం.) సి.పి.ఐ. వెంకురెడ్డి (మార్క్సిస్టు), ఎస్. బాల కృష్ణారెడ్డి, వై. సుందరమూర్తి (విరు ఇండిపెండెంట్లు).

**కోడూరు:**

పి. రామచంద్రారెడ్డి (కాం.), జి. రామచంద్రారెడ్డి (సి.పి.ఐ.), కె. వారాయణ రెడ్డి (ఇం)

**ఆత్మకూరు:**

కె. శ్రీహరి నాయుడు (కాం.), ఆర్. అంకయ్య, జి. చినకొండయ్య (విరిద్దరు ఇండిపెండెంట్లు).

**వూరు:**

ఎం.వి. కృష్ణారెడ్డి (కాం.), కె. రమణా రెడ్డి, ఎస్. వెంకటరత్నంనాయుడు, (విరిద్దరు ఇండిపెండెంట్లు)

**నెల్లూరు:**

వెంకటరెడ్డి (కాం.), ఎ. మాధవరావు (జనసంఘం), మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ (డి. ఎం. కె.), ఎ. మల్లప్ప (మార్క్సిస్టు), ఎ. రామానుజంపిళ్ళై, ఎస్. కృష్ణయ్య (విరిద్దరు ఇండిపెండెంట్లు).

**సర్వేపల్లి: (ఎస్.సి.)**

ఎం. నానాదాస్ (కాం.) స్వర్ణ వేణుయ్య (సి.పి.ఐ.), బి. రమణయ్య (ఇం)

**గూడూరు:**

కారదాంబ (కాం.), ఎస్. శ్రీనివాసులురెడ్డి (ఇం)

**వాకాడు:**

పి. వెంకటసుబ్బయ్య (కాం.), కె. వెంకటేశం (డి.ఎం.కె.), కె. మునిస్వామి (ఇం.).

**వెంకటగిరి:**

ఎ. వెంకటసుబ్బయ్య (కాం.), ఎ. కృష్ణయ్య, బి. యాబాదయ్య (విరిద్దరు ఇండిపెండెంట్లు)

# మైసూరులో ఉభయ కాంగ్రెసుల పోటా పోటీ

బెంగుళూరు, ఫిబ్రవరి 13: మైసూరు రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఎన్నికలలో లబిదారాన్ని కై వసం చేసుకునే ప్రయత్నంలో కొత్తకాంగ్రెస్, సంస్థాకాంగ్రెస్ పోటాపోటీలు పడుతున్నాయి.

కొత్తకాంగ్రెస్ పార్టీ వారు పూర్తి మెజారిటీని సంపాదించుకొని ఉద్దేశంతో 212 మంది అభ్యర్థులను నిలబెట్టారు. నిన్నగా నలుగురు స్థానాలలో సి. పి. ఐ. వి బలపరుస్తున్నారు. రాష్ట్రశాసనసభలో 216 స్థానాలు వున్నాయి. సంస్థా కాంగ్రెస్ 176 మందిని నిలబెట్టింది. కాగా 20 మంది ఇండిపెండెంట్లను బలపరుస్తోంది.

మొత్తం మీద 819 మంది అభ్యర్థుల రంగంలో వున్నారు. ప్రధాన ప్రతిపక్షం ఆవిర్భవించినదే ఉద్దేశంతో జనసంఘం 102 మంది ని నిలబెట్టింది. సోషలిస్టు పార్టీ 29 స్థానాలకు, స్వతంత్రపార్టీ 28 స్థానాలకు, సి. పి. ఎం. 12 స్థానాలకు, జనతా పక్షం రెండు స్థానాలకు పోటీ చేస్తున్నాయి. డి. ఎం. కె., ఆర్. పి. ఐ. అభ్యర్థులు సహా మొత్తం 249 మంది ఇండిపెండెంట్లు కూడా రంగంలో వున్నారు.

45 నియోజక వర్గాలలో ముఖాముఖి పోటీ జరుగుతోంది. సంస్థా 36 నియోజక వర్గాలలో ఉభయ కాంగ్రెస్ ల మధ్యనే పోటీ నడవనుంది. 61 నియోజక వర్గాలలో ముక్కోణపు పోటీ జరుగుతోంది. బెంగుళూరు నగరంలోని ఎక్కడో ఎక్కువ మంది అభ్యర్థులు (13 మంది) పోటీ చేస్తున్నారు.

సిద్ధ తారాని తొలగించి యువతరానికి స్థానమివ్వాలని ఈ సారి పై మూడు ఎన్నికల్లో ముఖ్య నిర్ణయం. ఉభయ కాంగ్రెస్ పార్టీలు కూడా 40 పిండ్ల దరిదాపు వారినే తమ అభ్యర్థులుగా నిర్ణయించాలని. తమ అభ్యర్థులలో ఎవరూ కూడా 60 పిండ్లు నిండినవారు లేరని సంస్థా కాంగ్రెస్ పేర్కొన్నది. కొత్త కాంగ్రెస్ అభ్యర్థులలో ముగ్గురు 60 పిండ్లు పై బడిన వారు వున్నారు. ఎన్నికల రంగంలో పాతవారు తక్కువేలేదు. కొత్త కాంగ్రెస్ వారిలో శివయ్య తులు నీర్ వీరన్న, తెగ్గబసప్ప. సుబ్బాడ్ అల్వీ కె. పుట్టస్వామి, ఆర్. ఎం. పాటిల్‌లు, సంస్థా కాంగ్రెస్ వారిలో శ్రీ కె. వి. శంకరగౌడ, శ్రీ ఎం. రాజశేఖరమూర్తి వంటి పాతవారు ఉన్నారు.

## మహారాష్ట్రలో 3 కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలేకనే గెలుపు

బొంబాయి, ఫిబ్రవరి 13: ఉపసంహరణలు పూర్తి అయిన తరువాత మహారాష్ట్ర అసెంబ్లీకి 267 స్థానాలలో మొత్తం 1194 మంది పోటీ పడుతున్నారు.

ఒక నమోయ మంత్రి సహా ముగ్గురు కాంగ్రెసువారు పోటీ లేకుండా ఎన్నికైనారు.

ఫిబ్రవరి నాటికి 2221 నామినేషన్‌లు దాఖలైనాయి. 1022 మంది నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు. ఒక మంత్రి తాము రాజకీయాలనుంచి విరమించుకుంటున్నామని ప్రకటించారు.

కాంగ్రెసు మొత్తం అన్ని స్థానాలకు పోటీ చేస్తున్నది. గేట్ బొంబాయినుంచి 28 స్థానాలకు కూడా కాంగ్రెస్ పోటీ చేస్తున్నది. వీరిలో ముఖ్యమంత్రి వి. పి. నాయక్ తదితర మంత్రివర్గ సహచరులు వున్నారు.

కాంగ్రెసుకు పెద్ద ఎత్తున జనసంఘం పోటీ ఇస్తున్నది. 122 స్థానాలకు జనసంఘం పోటీ చేస్తున్నది. శ్రీ నాయక్‌తో గట్టిగా పార్వార్డ్ బ్లాక్, సహా విదర్భ నాయకులు అంబులంతరావు దోతాలు పోటీ చేస్తున్నారు.

# పశ్చిమ బెంగాల్‌లో సుస్థిర ప్రభుత్వం

## రాష్ట్ర కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో హామీలు

కలకత్తా, ఫిబ్రవరి 13: శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో పటిష్టమైన ప్రభుత్వం ఏర్పడడానికి వీలుగా పోటీలో కాంగ్రెసు పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నది.

16 పుటలు గల తమ ఎన్నికల ప్రణాళిక నిన్న పత్రికలకు విడుదల చేయబడింది.

దుర్భర్యవ పద్ధతులను ప్రోత్సహించే అవినీతి దుష్ప్రవర్తన అక్రమాలు, మితిమీరిన అధికార నిరోధకతలను వదిలించాలని కూడా ఈ పార్టీ ఎన్నికల్లో పేర్కొంటోంది.

కేంద్రంపై ఆధారపడుతూ ప్రత్యేకించడం కన్నా, పశ్చిమబెంగాల్ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయవలసిన, రాష్ట్రాన్ని అరాజక స్థితిలోకి నెట్టకూడదని, పశ్చిమ బెంగాల్ అభివృద్ధి చెందవలసినదేనని పార్టీ ప్రణాళికలో పేర్కొనబడింది.

పశ్చిమ బెంగాల్‌లో ఎలాగు పురోగమిస్తూలో ఈ ఎన్నికల కరిలాలో రజనుకు చేస్తోంది. అది మాత్ర దుర్విపాలన అక్రమాలా? తేజ కాకక, ప్రజాస్వామ్య పిన్నిమిన్న అక్రమాలా?

బంగ్లాదేశ్ స్వాతంత్ర్యోద్యమానికి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వాన గల భారతదేశం ఎంతగానో తోడ్పడింది. బంగ్లాదేశ్ ఆవిర్భావ ఆకాంక్షించింది. బంగ్లాదేశ్‌తో మన సంబంధాలు అభివృద్ధి పెంపొందించుకోవలసిన పశ్చిమ బెంగాల్ లోకి అభ్యర్థిత్వం ప్రతిపాదనం ఏర్పడింది.

మార్క్సిస్టు క్రమంలో గెలిస్తే ఈ లక్ష్యాలు నెరవేరవు. అరాజకం ప్రబలుతుంది. కాంగ్రెసు అధికారంలోకి వస్తే, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుంది." అని ఈ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారు.

## మేఘాలయలో అధిక సంఖ్యతో అభ్యర్థుల పోటీ

షిల్లాంగ్, ఫిబ్రవరి 13: మేఘాలయ ముఖ్యమంత్రి విలియం సంగ్మా సహా మంత్రులు ఎన్నికలకు అభ్యర్థులుగా నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన 59 నామినేషన్లు కూడా సరిగానే ఉన్నాయని తేలింది. ఇప్పటి నామినేషన్ పత్రం కూడా అంగీకరించి తోసివేయబడలేదు. అంటే ముఖ్యమంత్రి పోటీ లేకుండా ఎన్నిక కాగల అవకాశాలున్నాయి.

60 మంది సభ్యులుగల ఈ అసెంబ్లీకి అధికారపక్షం 47 స్థానాలకు పోటీ చేస్తోంది. వారిలో కాంతులో పద్నాలుగ 59 నామినేషన్లు కూడా తిరస్కరించ బడ్డాయి. కాని అయిదారియా ప్రాంతంలో కూడా 156 నామినేషన్ పత్రాలు రాగా వీటిలో అన్ని అన్ని పత్రములు ఉన్నాయి.

## వివాహము

శ్రీ గుమ్మపాటి రామచంద్రా రెడ్డి MLC గారి కుమారుడు చిరంజీవి పద్మనాభరెడ్డికిని, శ్రీ వేణుంబాక వీరరాఘవ రెడ్డిగారి కుమార్తె చి॥ సౌ॥ అరుణ కున్ను తేదీ 5 ఫిబ్రవరి 1972 న నెల్లూరు, శ్రీకన్యాపరమేశ్వరి విద్యాలయమునందు వైభవంగా వివాహం జరిగింది. ఈ వివాహమునకు రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, అధికారులు, అభిమానులు విచ్చేసిరి.







తెల్ల మచ్చల నలుపు తెల్లమచ్చలు
తుంటి తొడలు తల్లాడ
రక్తమిశ్రిత పౌష్టికర పౌష్టికర శ్రేయస్కరమైన
వీరభద్ర ఫార్మసీ, 2.116, సైదాబాద్, సికింద్రాబాద్, బెంగుళూరు.2.
P. B. No. 11. PHONE: 72807



నాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్ (నేషనల్ జెమ్)

8 బాండ్ ఆల్ వర్ల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ ధర రూ. 165/-
ఎంతి గ్రామానికి మరియు పట్టణానికి కూడా నెలవారి వాయిదా రూ. 10 వంతున పంపిన వను. ఇంగ్లీషులోనే వ్రాయండి.
A. E. CORPORATION (A V)
Post Box No 2117, DELHI—7



PALAYAKAT CO. PVT. LTD. TYNOON MADRAS
REGD. TRADE MARK
80" x 80"
లుంగీలుకును జేబురుమాళ్లుకును
మాయిత్న
చెంఘు
మార్కు
మదరాసు పాలయకాట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాసు.1



ఒక రైతు పెద్ద సైన్యాన్ని ఎదిరించే టందుకు మేము సహాయ పడ్డాం!

కాని అది ఎలుకల సైన్యం: రైతు యొక్క ధాన్యం పైన ప్రతి రాత్రి దాడి చేసేవి. అవ్వ రతరు సిమెంటు ధాన్యపు కొట్టును నిర్మించి ధాన్యాన్ని వాటిలో నిల్వ చేసుకున్నారు. ఎలుకలు వాటిని కొట్టేసాయి, తగులబెట్టేసాయి, నమిలివేసాయి. కాని సిమెంటు చాలా గట్టిది, ఎలుకలకు అలవి గానిది. రైతు విజయం సాధించాడు. ఏసీసీ సిమెంటుతో ధాన్యం ఎప్పటికీ భద్రంగా ఉంటుంది.
ఏ సిమెంటు అవసరాలకు రద్దరలో తక్కువ ఏసిసి సిమెంట్ వాడినట్లే గాని లేక ది సిమెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రహామత్ బిల్డింగ్, 66ఎ, రాజమహల్ రోడ్, సికింద్రాబాదుతో గాని సంప్రదించండి.
ది కాంక్రీట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, రహామత్ బిల్డింగ్, 66ఎ, రాజమహల్ రోడ్, సికింద్రాబాద్ మంచి ఉచిత సాంకేతిక సహాయం అందిస్తుంది.
ACC
రైతు మిత్రులు
ది అసోసియేటెడ్ సిమెంట్ కంపెనీస్ లిమిటెడ్
ది సిమెంట్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్



ఈ పలలో చేరిన సొమ్ము నీదే కావచ్చు సుమా!
తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

బహుమతి విలువ మొత్తము:
రు. 7,00,000
మొత్తము బహుమతులు: 2132
మొదటి బహుమతి రు. 1,00,000
తమిళనాడు రాఫిల్ ఇంతవరకు 271 అదృష్టవంతులను చేసింది
డ్రా జరుగు తేది
25-2-1972
ఒక టిక్కెట్టు వెల రు. 1/- మాత్రమే
జారీచేసినవారు: డైరెక్టర్ ఆఫ్ ఎన్‌టర్‌మెంట్ & పబ్లిక్ రిలేషన్స్, గవర్నమెంట్ ఆఫ్ తమిళనాడు, మద్రాసు-9,
ఉత్తరప్రత్యుత్తరములన్ని డైరెక్టర్ ఆఫ్ రాఫిల్, తమిళనాడు, మద్రాసు—? వారికి మాత్రమే వ్రాయవలెను.
• 2 పేజీల్లోకి లోపించినది.
పేరు బదిలీ రు 1/-

గెలు రు. 1,00,000


Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada 3. Editor: S. Sambhu Prasad, Phone: Vijayawada 75667 & 75226